గణపతి హోమంలో మంత్రి శ్రీధర్‌బాబు దంపతులు

## లోక కల్యాణార్థం గణపతి హోమం

మంథని, సెప్టెంబర్ 15: లోక కల్యాణార్థం గణపతి హోమం నిర్వహించినట్లు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. పట్టణంలోని రావుల చెరువుకట్ట గజానన సంస్థ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఆయన సతీమణి శైలజా రామయ్యర్ ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంత్రి శ్రీధర్‌బాబుకు తెలంగాణ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ మెయింటెనెన్స్, ప్రాజెక్టు ఉద్యోగుల సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. 2023 కు సంబంధించిన సరెండర్ లీవ్, జీపీఎఫ్, తదితర బిల్లుల చెల్లింపుతో పాటు పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని డివిజన్లకు సంబంధించిన ఉద్యోగులు విరమణ పొందిన బిల్లులు రూ. కోటి బకాయిలు చెల్లించేందుకు కృషి చేయాలని కోరారు.

నిమజ్జనానికి తరలుతున్న గణనాథుడు

### వినాయకుల నిమజ్జనం

ముత్తారం, సెప్టెంబర్ 15: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం రాత్రి వినాయకుని శోభాయాత్ర నిర్వహించి నిమజ్జనాలు పూర్తి చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల్లో గణపతిని శోభాయాత్రగా నిమజ్జనానికి తరలించారు. మహిళల కోలాటాలు, భక్తిపాటలతో గణనాథులను నిమజ్జనానికి తరలించారు. ఎస్ఐ నరేశ్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

పూజల్లో పాల్గొన్న రఘువీర్ సింగ్

### విఘ్నేశ్వరుడికి పూజలు

జూలపల్లి, సెప్టెంబర్ 15 : గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు పెద్ద సంఖ్యలో భక్తులు మండపాలను దర్శించుకున్నారు. జూలపల్లిలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్ గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పలు మండపాల్లో అన్న సంతర్పణ ప్రారంభించారు. ఇక్కడ జూలపల్లి సింగిల్ విండో చైర్మన్ కొంజర్ల వెంకటయ్య, మాజీ ఉప సర్పంచ్ కొప్పుల మహేశ్, మేర్గు రమేశ్, మారం తిరుపతి యాదవ్ పాల్గొన్నారు.

# గణేశ్ నిమజ్జనోత్సవానికి ఏర్పాట్లు

- డ్రోన్, సీసీ కెమెరాల పర్యవేక్షణలో నిమజ్జన శోభాయాత్ర
- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్

పెద్దపల్లి టౌన్ : ఏర్పాట్ల వివరాలు తెలుసుకుంటున్న సీపీ శ్రీనివాస్, ఎమ్మెల్యే విజయ రమణారావు

మంథని, సెప్టెంబర్ 15: గణేశ్ నిమజ్జనోత్సవానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ వెల్లడించారు. మంథని గోదావరి తీరాన్ని డీసీపీ చేతన, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి ఆదివారం ఆయన సందర్శించారు. గోదావరి తీరం వద్ద నిమజ్జనం కోసం చేపట్టిన ఏర్పాట్లను అడిగి తెలుసుకోవడంతో రూట్ మ్యాప్‌ను పరిశీలించారు. గణేశ్ నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంటాయన్నారు. కమిషనరేట్ పరిధిలో మొదటి సారిగా నిమజ్జన శోభాయాత్రకు సంబంధించి డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఊరేగింపు సమయంలో డీజేలకు అనుమతి లేదని, పటాకులు కాల్చడం నిషేధమని స్పష్టం చేశారు. ఆయన వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, పెద్దపల్లి ఏసీపీ జీ కృష్ణ, మంథని సీఐ రాజు, పోలీస్ అధికారులు, ఇతర శాఖల అధికారులున్నారు.

**నిమజ్జనం ఏర్పాట్ల పరిశీలన**

పెద్దపల్లి టౌన్, సెప్టెంబర్15: పట్టణంలోని ఎల్లమ్మగుండం చెరువు వద్ద గణేశ్ నిమజ్జనం ఏర్పాట్లను పెద్దపల్లి ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు, రామగుండం సీపీ శ్రీనివాస్, డీసీపీ డాక్టర్ చేతన ఆదివారం పరిశీలించారు. నిమజ్జనం సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు. నిమజ్జనానికి రెండు భారీ క్రేన్స్ అందుబాటులో ఉంచినట్లు వివరించారు. ఇక్కడ ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐ ప్రవీణ్‌కుమార్, ట్రాఫిక్ సీఐ బర్ల అనిల్‌కుమార్, ఎస్ఐ లక్ష్మణరావు, కమిషనర్ వెంకటేశ్, మేనేజర్ కట్ట శివప్రసాద్, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సుల్తానాబాద్, సెప్టెంబర్ 15 : సుల్తానాబాద్‌లోని పెద్ద చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను రామగుండం సీపీ ఎం. శ్రీనివాస్ పరిశీలించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీరాజమల్లు ఏర్పాట్లను సీపీకి వివరించారు. కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ చేతన, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, పెద్దపల్లి ఏసీపీ జీ కృష్ణ, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్‌కుమార్, సీఐ సుబ్బారెడ్డి, సుల్తానాబాద్ ఎస్ఐ శ్రావణ్‌కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబర్15: వినాయక నిమజ్జన ఏర్పాట్లను మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ ఆదివారం పరిశీలించారు. కాల్వశ్రీరాంపూర్ నుంచి పెద్దరాత్‌పల్లికి వెళ్లే రహదారి గుంతల మయం కావడంతో మొరం పోయించినట్లు సారయ్యగౌడ్ తెలిపారు. ఇక్కడ విండో చైర్మన్ చదువు రాంచంద్రారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, మాజీ సర్పంచ్ మాదాసి సతీశ్, నాయకులు అల్లం దేవేందర్, పొట్టాల మొండయ్య, మునీర్, తదితరులు ఉన్నారు.

## 'ఖని' చౌరస్తాలో పెద్ద ఎత్తున స్వాగత వేదిక

కోల్‌సిటీ, సెప్టెంబర్ 15: వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ఆదివారంతో ముగిశాయి. సోమవారం రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో వినాయక నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు సిద్ధం చేశారు. నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సింగరేణి, ఎన్టీపీసీ, ఎన్‌పీడీసీఎల్, ఆర్ఎఫ్‌సీఎల్, పోలీస్ విభాగాల భాగస్వామ్యంతో ఏర్పాట్లు పూర్తి చేశారు. గోదావరిఖనిలో దాదాపు 600 వరకు వినాయక మండపాలను ఏర్పాటు చేశారు. ఆయా మండపాల నుంచి గణనాథులను ఊరేగించనున్నారు. వీహెచ్‌పీ, ఉత్సవ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో స్వాగత వేదిక ఏర్పాటు చేశారు. ఆయా డివిజన్ల నుంచి ఊరేగింపుగా వచ్చే వినాయకులను సీరియల్ నంబర్ల ప్రకారం నిమజ్జనానికి తరలించనున్నారు. ఆదివారం స్థానిక కోదండ రామాలయంలో నగరంలోని వినాయక మండపాల నిర్వాహకులతో ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. లడ్డు, ప్రసాదాలు పంపిణీ చేశారు. గోదావరిఖని చౌరస్తాలో ఏర్పాట్లను ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్, నగర పాలక సంస్థ అధికారులు పర్యవేక్షించారు.

### సీతారాం ఏచూరికి నివాళి

జ్యోతినగర్, సెప్టెంబర్ 15: భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) జాతీయ ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభ సీపీఎం పార్టీ రెండోడివిజన్ శాఖ ఆధ్వర్యంలో ఎన్టీపీసీ ఇందిరమ్మకాలనీలో నిర్వహించారు. ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. ఇక్కడ సీపీఎం నాయకులు ఎన్ భిక్షపతి, లక్ష్మారెడ్డి, రవీందర్, శ్రీనివాస్‌రెడ్డి, శంకర్, సాంబయ్య, కృష్ణారెడ్డి, గీత, మహిపాల్‌రెడ్డి, భాస్కర్, వివేక్ ఉన్నారు.

# స్వచ్ఛ పక్వాడాపై నిర్లక్ష్యం

పెద్దపల్లి కమాన్, సెప్టెంబర్ 15 : వ్యక్తిగత, పరిసరాల శుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు మూడేళ్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సర్కార్ బడుల్లో 'స్వచ్ఛ పక్వాడ' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాయి. ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థుల్లో చైతన్యం పెంచడంతో పాటు ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించాల్సి ఉంది. కానీ ఈ ఏడాది జిల్లాలో ఎక్కడా స్వచ్ఛత కార్యక్రమాలు సక్రమంగా అమలు కాలేదు. వర్షాలు, సెలవులు, విద్యాధికారుల నిర్లక్ష్యంతో ప్రతిజ్ఞ తోనే సరిపెట్టారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ లు, గురుకుల పాఠశాలల్లో స్వచ్ఛత పక్షోత్సవాలపై విద్యా ధికారులు, ప్రధానోపాధ్యాయులు అలసత్వం చూపారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**అంతంత మాత్రంగానే..**

విద్యార్థులకు శుభ్రత, ఆరోగ్యంపై అవగాహన కల్పించే స్వచ్ఛత పక్షోత్సవ కార్యక్రమాలు జిల్లాలో అంతంత మాత్రంగానే అమలయ్యాయి. గత మూడేళ్లు ఈ పక్షో త్సవాలను విజయవంతంగా నిర్వహించారు. ఈ ఏడాది మాత్రం విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు పట్టిం చుకున్న దాఖలాలు లేవు.. వర్షాలు, స్కూళ్లకు సెలవులకు తోడు డీఈవో, ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు స్వ చ్ఛతపై దృష్టి పెట్టకపోవడం దురదృష్టకరమని పలువురు ఆరోపిస్తున్నారు. జిల్లాలోని కొన్ని పాఠశాలల్లో మొదటి రోజు నామమాత్రంగా స్వచ్ఛతపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారే తప్ప తర్వాత ఎలాంటి కార్యక్రమాలు చేపట్ట లేదు. ప్రస్తుతం జిల్లాలో పారిశుధ్యం పడకేసి జ్వరాలతో ప్రజలు విలవిలలాడుతున్నారు. పరిశుభ్రత కార్యక్ర మాలు చేపట్టి, విద్యార్థులు, తల్లిదండ్రుల్లో చైతన్యం తీసుకురావాల్సిందిపోయి నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ప్రజలు మండిపడుతున్నారు.

### బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

కోల్‌సిటీ, సెప్టెంబర్ 15: విఠల్‌నగర్‌లో శనివారం రాత్రి అగ్ని ప్రమాదం సంభవించి నష్టపోయిన బాధిత కుటుంబానికి పరిహారం చెల్లించి ఆదుకోవాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేశ్ కోరారు. రామగుండం కార్పొరేషన్‌లో ఆటో ట్రాలీ డ్రైవర్‌గా పని చేస్తున్న మహేందర్ ఇంట్లో రాత్రి అగ్ని ప్రమాదం సంభవించింది. బట్టలు, వంట సామగ్రి అంతా కాలిపోయాయి. బాధిత కుటుంబం వివరాలు సేకరించి, రామగుండం తహసీల్దార్, నగర పాలక కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి బాధిత కుటుంబానికి సాయం అందించాలని కోరారు. ఇక్కడ నాయకులు గౌస్, కాసారపు రాకేశ్, మున్సిపల్ సూపర్‌వైజర్ సారయ్య, రాజేందర్, మహేశ్, శ్రీనివాస్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOTS FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

### గణనాథులకు ఎమ్మెల్యే పూజలు

ఫర్టిలైజర్‌సిటీ/జ్యోతినగర్, సెప్టెంబర్ 15: రామగుండం, గోదావరిఖనిలోని పలు వినాయక మండపాలను ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆదివారం దర్శించుకొని పూజలు చేశారు . ఆయా మండపాల నిర్వాహకులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఐదో డివిజన్ శ్రీనగర్‌కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన వినాయక నగర్‌కాలనీ నామకరణ బోర్డును ఎమ్మెల్యే రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఇ మేయర్ అనిల్‌కుమార్, కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మహంకాళి స్వామి, కార్పొరేటర్ పొన్నం విద్యాలక్ష్మణ్‌గౌడ్, నాయకులు బొంతల రాజేశ్, పెద్దెళ్లి ప్రకాశ్ ఉన్నారు.

### పెద్దమ్మ దేవాలయానికి విరాళం

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబర్15: పందిల్లలోని పెద్దమ్మ దేవాలయానికి మాజీ జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి ఆదివారం రూ.10వేలు విరాళం అందించారు. సొసైటీ అధ్యక్షుడు దాసరి మల్లేశ్,సభ్యులు కందుల మల్లేశ్, ఈరవేన రాజమల్లు తదితరులు తిరుపతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

**దుప్పట్ల పంపిణీ**

మీర్జపేటకు చెందిన సిరికొండ అరుణ-మధునయ్య దంపతులు అదే గ్రామంలో 30 మంది వితంతువులు, వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఇక్కడ మాజీ ఎంపీటీసీ పోశాల సదానందం, గ్రామస్తులు శంకరమ్మ, వీరస్వామి, అశోక్, సతీశ్, అజయ్ ఉన్నారు.

### నివాళి

గోదావరిఖని, సెప్టెంబర్ 15: సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ సీనియర్ నాయకుడు చందదుర్గయ్య వర్ధంతి సభ భాస్కర్‌రావు భవన్‌లో నిర్వహించారు. యూనియన్ నాయకులు దుర్గయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ ఏఐటీయూసీ ఆర్జీ-1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, సీనియర్ నాయకులు వేల్పుల నారాయణ, గౌతం గోవర్ధన్, రమేశ్ కుమార్, దుర్గయ్య భార్య లక్ష్మి, కుమారులు రఘు, శ్రీనివాస్, సీపీఐ, ఏఐటీయూసీ, ప్రజా సంఘాల నాయకులు ఉన్నారు.

### పద్మశాలీ సేవాసంఘం ప్రమాణ స్వీకారం

జ్యోతినగర్, సెప్టెంబర్ 15: ఎన్టీపీసీలోశ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సేవాసంఘం పట్టణ కమిటీ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం జరిగింది. మేడిపల్లి రోడ్ లోని పద్మశాలీ సేవాసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ప్రమాణస్వీకారం నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడిగా అనుమ భద్రయ్య, ప్రధానకార్యదర్శిగా వొల్లాల కమలాకర్, కోశాధికారిగా మామిడాల బుచ్చిరాములు, గౌరవాధ్యక్షుడిగా సూరం సత్యనారాయణ, ఉపాధ్యక్షునిగా కడవేర్ల రవీందర్, శివ శంకర్, చిప్ప మల్లేశ్, బీరిగుల్ల రమేశ్, ముఖ్య సలహాదారుడిగా బూర్ల రమణయ్య, మామిడాల చంద్రయ్య, వొల్లాల మల్లేశం, తౌటం శ్రీనివాస్, గుండేటి కిశోర్, నల్ల శంకర్, కమిటీ సభ్యులుగా అడిగొప్పుల మోహన్, తాటిపాముల రామస్వామి, మిట్టపల్లి శ్రీనివాస్, బోగ కిష్టస్వామి, ఆడెపు సారంగం, బండి ప్రభాకర్, గుండా సతీశ్, ఆడెపు శంకర్, బూర మల్లేశ్, కాదాసి అంజయ్య ప్రమాణం చేశారు. ఇక్కడ గోదావరిఖని శాఖ నాయకులు మండల సత్యనారాయణ, బూర్ల దామోదర్, వడ్డెపల్లి దినేశ్ పాల్గొన్నారు.

కమాన్‌పూర్ : సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

కోల్‌సిటీ : సీనియర్ ఇంజినీర్లను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ బాధ్యులు

# ఇంజినీర్లే భావి భారత నిర్మాతలు

సింగరేణి ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్

కోల్‌సిటీ, సెప్టెంబర్ 15: దేశ భవిష్యత్ ఇంజినీర్లపై ఆధారపడి ఉందని ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్ పేర్కొన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య వ జయంతిని పురస్కరించుకొని రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ ఆవరణలో ఆదివారం ఇంజినీర్స్ డే నిర్వహించారు. మోక్షగుండం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్, జైపూర్ సింగరేణి విద్యుత్ కేంద్రం జీఎం ఎస్‌కే రాజశేఖర్, ట్రాన్స్‌కో ఏడీఈ శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, లయన్ మినేశ్ నారాయణ టండన్‌లను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు పీ మల్లికార్జున్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ గవర్నర్ ప్రమోద్‌కుమార్, సెక్రెటరీ ఎల్లప్ప, కోశాధికారి గోవర్ధన్, జోనల్ చైర్మన్ రాజేందర్, బంక రామస్వామి, తిలక్ చక్రవర్తి, శరత్ బాబు, ఆంజనేయులు, మనోజ్‌కుమార్, లక్ష్మారెడ్డి, సారయ్య, సుధాకర్, సత్యనారాయణ, వెంకటేశం, బేని గోపాల్ త్రివేది, భిక్షపతి, కోలేటి శ్రీనివాస్, తిరుపతి, రంగమ్మ పాల్గొన్నారు.

పెద్దపల్లి కమాన్, సెప్టెంబర్ 15 : భారత రత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని పెద్దపల్లి ట్రినిటీ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం సాయంత్రం ఇంజినీర్స్ డే ఘనంగా నిర్వహించారు. అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్‌కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అధ్యాపకులు కేక్ కట్ చేశారు. డిప్లామాలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. ప్రిన్సిపాల్ మణిగణేశ్, సురేశ్, రాజిరెడ్డి, డాక్టర్ నటరాజన్, ప్రభాకర్, అశోక్, రాజేందర్, మధుశేఖర్, దామ సంపత్, రంగు శ్రీనివాస్, సంతోష్, శివకుమార్, శ్రీనివాస్, చొప్పరి వంశీ పాల్గొన్నారు.

పెద్దపల్లి కమాన్ : ట్రినిటీ కళాశాలలో కేక్ కట్ చేస్తున్న అధ్యాపకులు

ఎలిగేడు, సెప్టెంబర్ 15 : సుల్తానపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో ఇంజినీర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఏఈ జగదీష్‌బాబును తో సన్మానించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ విజయ భాస్కర్ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ మండిగ రేణుక రాజనర్సు, మాజీ ఎంపీపీ స్రవంతి మోహన్ రావు, జీపీ కార్యదర్శులు శివ, వినోద్, నాయకులు వెంకటేశ్వర్ రావు, కొండయ్య, భూమేశ్, సామ రాజేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, తిరుపతి, న్యాతరి పోచాలు ,కాంపెల్లి బాపయ్య వినోద్, అజయ్, తిరుపతి పాల్గొన్నారు.

కమాన్‌పూర్, సెప్టెంబర్ 15: దేశానికి దిక్సూచి ఇంజినీర్లు అని కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ అన్నారు. జూలపల్లిలోని ఆదర్శ నగర్‌లో ఇంజినీర్స్ డే నిర్వహించారు. ట్రాన్స్‌కో ఏఈ రాజేంద్ర కుమార్, ఇరిగేషన్ డీఈ రాజేందర్, ఆర్కిటెక్చర్ ఇంజినీర్ దాసరి నిఖిల్ తదితరులను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, మచ్చగిరి రాము, బండ సాయిశంకర్, జబ్బర్ ఖాన్ పాల్గొన్నారు.

రామగిరి, సెప్టెంబర్ 15: మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో ఇంజినీర్స్‌డే నిర్వహించారు. సెంటినరీకాలనీలో సింగరేణి ఆర్జీ-3 సివిల్ ఇంజినీర్ రామకృష్ణను సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్, డైరెక్టర్ గంట వెంకటరమణారెడ్డి, డాక్టర్ శరణ్య మారుతి, కాటం సత్యం, కళాధర్‌రెడ్డి, తీగల శ్రీధర్, రవిసాగర్, మధు, సంజీవ్, శ్రీనివాస్ ఉన్నారు.

**జేఎన్టీయూలో..**

రామగిరి సెప్టెంబర్ 15 : మంథని జేఎన్టీయూ కళాశాలలో ఆదివారం ఇంజినీర్స్ డేను ది ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఇంజినీర్స్ (ఇండియా ) ఆధ్వర్యంలో నిర్వహించారు. మోక్షగుండం విశేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్జీ -3 జీఎం ఎన్ సుధాకర్‌రావు, ఆర్జీ-3 జీఎం లలిత్ కుమార్, ఎన్టీపీసీ జీఎం రాజశేఖర్, జేఎన్టీయూ ప్రిన్సిపల్ చెరకు శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ధర్మారం,సెప్టెంబర్15: మండల కేంద్రం అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజినీర్స్‌డే నిర్వహించారు. ధర్మారం సబ్ స్టేషన్‌లో సబ్ ఇంజినీర్ అజ్మీరా అనిల్‌ను సత్కరించారు. కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి శెట్టి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎలిగేటి మహేందర్, ఉపాధ్యక్షులు కందుల సతీష్, బైరి చంద్రమౌళి, ఎండి బాబా, బెక్కం అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

### బాధితుడికి పరామర్శ

ముత్తారం, సెప్టెంబర్ 15: ఓడేడు గ్రామానికి చెందిన పొలం రాజయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతు పెద్ది కిషన్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. వైద్యం కోసం రూ. రెండు వేలు సాయం అందించారు. అనంతరం ఎన్టీ కాలనీలోని వినాయక మండపంలో పూజలు చేశారు.

### తెలంగాణ తొలి సీఎంను కలిసిన చందర్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో చందర్

గోదావరిఖని, సెప్టెంబర్ 15: బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌ను రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఎర్రవెల్లి ఫాంహౌజ్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు రామగుండం నియోజకవర్గ ప్రజల సమస్యలు, కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలు, జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ పురోగతిని కోరుకంటి చందర్ వివరించారు.

### ఆకట్టుకున్న యజ్ఞగానం

నాటక ప్రదర్శనలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

ధర్మారం,సెప్టెంబర్15: గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని సాయి మణికంఠ మోడ్రన్ ఉన్నత పాఠశాలలో శనివారం రాత్రి నిర్వహించిన యక్షగానం నాటక ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు నాటకంలో పలు పాత్రలు వేసి పద్యాలతో అలరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ జైన సురేశ్ కుమార్, ఎండీ జైన రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### 35 శాతం లాభాల వాటాకు కృషి

మాట్లాడుతున్న హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్

గోదావరిఖని, సెప్టెంబర్ 15: సింగరేణి కార్మికులకు లాభాల వాటా 35శాతం చెల్లించేలా కృషి చేయనున్నట్లు హెచ్ఎంఎస్ ప్రధానకార్యదర్శి రియాజ్ అహ్మద్ తెలిపారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో ఆదివారం ఆయన మాట్లాడారు. ఇటీవల హైదరాబాద్‌లో సింగరేణి సీఎండీ, కార్మిక సంఘాల ప్రతినిధులతో నిర్వహించి సమావేశంలో హెచ్ఎంఎస్ కార్మికుల రావాల్సిన లాభాల వాటా గురించి కోరగా, అక్టోబర్‌లో చెల్లించనున్నట్లు యాజమాన్యం తెలిపిందన్నారు. లాభాల బోనస్ చెల్లింపుకు తేదీ ఖరారు కాలేదన్నారు. త్వరలో సర్క్యులర్ జారీ కానుందన్నారు. ఇక్కడ హెచ్ఎంఎస్ అధ్యక్షుడు జే నారాయణ, బ్రాంచీ సెక్రటరీ కొమురయ్య, మైనింగ్ ఇన్‌చార్జి సహదేవ్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లె క్రాంతి కుమార్, రహీమ్, కుమార్, రాజ్‌కుమార్, బుడిగ సతీశ్, నజీర్, సంపత్, నరసింహారావు ఉన్నారు.

### ప్రసాద వితరణ

ఫర్టిలైజర్‌సిటీ, సెప్టెంబర్ 15: వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకొని మండపాల నిర్వహకులకు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో రామగుండం కార్పొరేషన్ గణేశ్ ఉత్సవ సమితి ప్రసాద వితరణ చేపట్టింది. కోదండ రామాలయంలో మండపాల నిర్వాహకులకు వినాయకుడి ప్రసాదం, స్వీట్ బాక్స్‌లను అందజేశారు. ఇక్కడ ఉత్సవ సమితి అధ్యక్షుడు కుర్మ సతీశ్ కుమార్, కార్యదర్శి జలంధర్, నగరకార్యదర్శి అయోధ్య రవీందర్, మడగోని రవీందర్, కొండపర్తి లింగన్న, సంపత్, ములుకుట్ల శ్రీనివాస్, చక్రపాణి, మోహన్, శ్యామ్, అరవింద్, రాజేశ్, విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్, కార్యకర్తలు ఉన్నారు.

### అమరులకు నివాళి

పెద్దపల్లి టౌన్, సెప్టెంబర్15: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అసువులు బాసిన అమరులకు సీపీఐ నాయకులు నివాళుర్పించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాల్లో భ